31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 15 నవంబర్ 2025 పేజీలు : 8

## మావోయిస్టును కోర్టులో హాజరు పరచండి



**చురకలు విలేఖరి,వరంగల్, నవంబర్, 14** : ములుగు జిల్లా పస్రా వద్ద మూడు రోజుల కింద అరెస్ట్ చేసిన ఆజాద్ అశోక్ లను వెంటనే కోర్టులో హాజరుపరచాలని పౌర హక్కుల సంఘం ఒక ప్రకటన లో డిమాండ్ చేసింది.కొయ్యడ సాంబయ్య ఎలియాస్ ఆజాద్ భద్రాద్రి కొత్తగూడెం మావోయిస్టు పార్టీ కార్యదర్శిని ,మరియు గోదావరిఖని చెందిన సికాస ఆర్గనైజర్ అశోక్ లను ములుగు జిల్లా పస్రా వద్ద మూడు రోజుల క్రితం పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, ఇంతవరకు కోర్టు ముందు వారిని ప్రవేశ పెట్టలేదని, వారిని చిత్రహింసలు గురి చేస్తున్నారని మాకు అనుమానాలు ఉన్నాయని, వారికి ప్రాణ హాని ఉంది కాబట్టి , వారి ఇద్దరిని సిపిఐ ,మావోయిస్టు భద్రాద్రి కొత్తగూడెం కార్యదర్శి అశోక్ ఆజాద్ , సికాస ఆర్గనైజర్ అశోక్ ను కోర్టు ముందు ప్రవేశపెట్టాలని పౌర హక్కుల సంఘం తెలంగాణ అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, కార్యదర్శి ఎన్ నారాయణరావులు డిమాండ్ చేశారు.

## మున్సిపల్ భూముల కబ్జా!







- కోట్ల విలువైన స్థలాలు అన్యాక్రాంతం
- కొత్త బస్టాండ్ ఎదుట ఏళ్లుగా పాగా
- షెడ్లు నిర్మించి వేలల్లో అద్దె వసూళ్లు
- మున్సిపల్ ఆదాయానికి గండి
- కబ్జా అడ్డాలు
- లక్షల్లో అమ్మకాలు
- మున్సిపల్ ఉదాసీనత

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 14:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వానికి చెందిన భూములు కబ్జాకు గురవుతున్నాయి. వీటి గురించి అడిగే వారు కూడా లేకపోవ డంతో కొన్ని వందల రూ. కోట్లు విలువ చేసే భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. గతంలో చిరు వ్యాపారాల పేరుతో జిల్లా కేంద్రం నడి ఒడ్డున పాగా వేసిన కొందరు అక్రమంగా వాటిని కబ్జా చేసుకున్నారు. ఎలాంటి లీజు, అద్దె అగ్రిమెంట్లు, ఎటువంటి అనుమతులు లేకుండా షెడ్లు వేసి కొందరు సొంతంగా వ్యాపారాలు చేసుకుంటే మరి కొందరైతే ఏకంగా వాటిని అద్దెకు ఇచ్చి లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు. నెలకు రూ.30 వేల నుంచి రూ.60 వేల చొప్పున అద్దె వసూలు చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అడిగే వాళ్లు లేక పోవడంతో ఆక్రమణలకు అడ్డు లేకపోవడంతో ఈ వ్యవహారంలో రాజకీయ ప్రవేయం ఉండడంతో ఒత్తిళ్లకు లొంగి జిల్లా అధికారులు కనీసం పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. జిల్లా యంత్రాంగం జోక్యం చేసుకుని రూ.కోట్ల విలువ చేసే మునిసిపల్ భూములను కాపాడాలని, కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. -2లో

### నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో

## సీసీ కెమెరాల పాత్ర కీలకం

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్
- ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి




**చురకలు ప్రతినిధి కోరుట్ల, నవంబర్ 14 :** ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. ప్రతి పట్టణం, ప్రతి గ్రామం సీసీ కెమెరాలతో నిండినప్పుడు పోలీసింగ్ మరింత సమర్థవంతంగా మారుతుందని అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన 123 నూతన సీసీ కెమెరాలను శుక్రవారం ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా గా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల రక్షణకు, నేరాల అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని. ప్రతి వీధి, ప్రతి మూలలా కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే గుర్తించడం, నిందితులను పట్టుకోవడం చాలా వేగంగా జరుగుతోంది 2లో

### కార్పోరేట్ బ్యాంకులకు

## ధీటుగా గాయత్రి బ్యాంకు సేవలు

- గాయత్రి బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 14 :** కార్పోరేట్ బ్యాంకులకు ధీటుగా డిజిటల్ సేవలను ప్రజలకు అందిస్తూ సహకార రంగంలో గాయత్రి బ్యాంకు విశేష సేవలు అందిస్తుందని గాయత్రి బ్యాంకు సీఈవో వనమాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం 72వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా గాయత్రి బ్యాంకు కార్యాలయంలో సహకార జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో డిజిటలైజేషన్లో గాయత్రి బ్యాంకు ప్రముఖ పాత్ర పోషిస్తుందని, వినియోగదారులకు డిజిటల్ విధానం ద్వారా పేమెంట్స్ సులభతరం చేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు బ్యాంకింగ్ సేవలను విస్తరించడానికి డిజటలైజేషన్లో భాగంగా గాయత్రి బ్యాంకులో అన్ని రకాల పేమెంట్ ఛానళ్లను, యూసిఐ, ఎసిపిఎస్,ఐఎంపిఎస్, ఏఐఎంఎస్ ఏసిహెచ్, ఆర్టిజిఎస్,నెఫ్ట్ సేవలను వినియోగ దారులకు అందిస్తున్నామన్నారు.ఇటీవలే గాయత్రి బ్యాంకు స్వంత ఐఎఫ్ఎస్ సి కోడ్‌ను అందుబాటులోకి తెచ్చ మాన్నారు. సహకార రంగంలో యూనిట్ బ్యాంకుగా 2000లో జగిత్యాల కేంద్రంగా ప్రారంభించిన గాయత్రి బ్యాంకు నిరంతర కృషితో తెలంగాణలోని కో ఆపరేటివ్ బ్యాంకుల్లో రూ.3647.67 కోట్ల వ్యాపారంతో మొదటిస్థానంలో నిలిచి 8 లక్షల 53 వేల నుంది వినియోగ దారులను కలిగి ఉండి దక్షిణ భారతదేశంలో మొదటిస్థానానికి చేరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, సహకార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల చికెన్ మార్ట్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 14 :** జగిత్యాల పట్టణంలోని తీన్ ఖని చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జగిత్యాల చికెన్ మార్ట్ ను శుక్రవారం మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా టిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు మహ్మద్ ఇమ్రాన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జగిత్యాల చికెన్ మార్ట్ నిర్వాహకులు ఆసిమ్ సవాన్ కు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా టెడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షులు మహ్మద్ ఇమ్రాన్లను నిర్వాహకులు ఆసిమ్ సవాన్ శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మోసిక్,నాయకులు బారీ,నేహాల్,నాగేంద్ర పాల్గొన్నారు.

## చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ పై అవగాహన సదస్సులు

**-బాల్య వివాహాల వల్ల శారీరకంగా,మానసిక అనర్థలు**

**-సిడిపిఓ వాణిశ్రీ**




**చురకలు విలేఖరి, వెల్గటూరు, నవంబర్ 14 :** చిన్న వయసులో వివాహం చేయడం వల్ల అమ్మాయిలు మానసికంగా బలహీనపడతారన్నారు. బాల్య వివాహాల వలన శారీరకంగా అనేక అనర్థాలకు కారణం అవుతాయి అని ఐసిడిఎస్ సిడిపిఓ వాణిశ్రీ, అన్నారు. ధర్మపురి ప్రాజెక్టు పరిధిలోని వెల్గటూర్ మండలంలో గల అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ అవగాహన సదస్సులు నిర్వహించారు.బాల్యవివాహాల పై అవగాహన సదస్సులను ధర్మపురి ప్రాజెక్టు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం, సఖి వన్ స్టాప్ సెంటర్ విభాగల నుండి ఉద్యోగులతో మండల కేంద్రంలోని వెల్గటూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు,అన్ని పాఠశాలల్లో బాల్య వివాహాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్ కుమ్మరపల్లి లో విద్యార్థులకి అవగాహన కార్యక్రమం కల్పించి వారికి వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.అనంతరం ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథులు గా పాల్గొన్న సిడిపీఓ మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి వివరించి గ్రామాలలో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియజేయాలని టోల్ ఫ్రీ నెంబర్స్ 181, 14567, 1930, పోక్సో చట్టం గురించి వివరించారు.బాలల పరిరక్షణ కమిటీ పునర్ధరించడం జరిగింది అని అన్నారు.చిన్న వయసులో ఎవరికి వివాహం చేయకూడదని చేస్తే వారిని చట్ట ప్రకారం ఎలా శిక్షిస్తారో తెలియజేసి పోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏసీ డిపిఓ మౌనిక, సూపర్వైజర్ ఆండాలు,ఎల్సిపిఓ శ్రీ కన్యకుమార్,ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్, తల్లులకు,కిశోర బాలికలు, అంగన్వాడీ టీచర్స్, ప్రభుత్వ ఉపాధ్యని ఉపాద్యులు, ఆయాలు, గ్రామపెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పైడిపల్లి అంగన్వాడీ కేంద్రం బాలల దినోత్సవంలో మంత్రి అడ్లూరి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్,నవంబర్ 14 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించి న బాలల దినోత్సవ కార్యక్రమం లో రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని పిల్లలతో సరదాగా గడి పారు.అంగన్వాడీ కేంద్రం పనితీ రును పరిశీలించారు.పిల్లలతో ముచ్చటించి,బాలల దినోత్సవం సందర్భంగావారికిశు భాకాంక్షలు తెలిపారు. మంత్రితోపాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**మొదటి పేజీ తరువాయి...**

అన్నారు.సీసీ కెమెరాలు లేకపోయి ఉంటే కేసులు ఛేదించడంలో ఆలస్యం జరిగేది,కానీ ఇప్పుడు వాటి సహాయంతో విచారణ చాలా వేగంగా జరుగుతోంది అని అన్నారు.ఇప్పటికే జగిత్యాల ,మెట్ పల్లి, ధర్మపురి,ఈరోజు కోరుట్ల లో పెద్ద మొత్తంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సీసీ కెమెరాల ఏర్పాటు వలన దొంగతనాలు, చోరీలు, గొడవలు, రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనల్లో నిందితుల కదలికలు రికార్డ్ అయి పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టులు చేయగలిగిన అనేక ఉదాహరణలు ఉన్నాయని అన్నారు.కెమెరాలు పోలీసుల 'మూడో నేత్రం'. ఏ సమయంలోనైనా,ఏ చోటైనా నేరాలు జరగకుండా ముందుగానే హెచ్చరికగా పనిచేస్తాయి అని,ఇవి ఉన్నాయన్న భయం నేరస్థుల్లో ఉంది అని పేర్కొన్నారు.ప్రజలు తమ ఇళ్లకు,వ్యాపార సంస్థలకు, అపార్ట్‌మెంట్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే వ్యక్తిగత భద్రతతో పాటు సమాజ భద్రత కూడా బలోపేతం అవుతుందని సూచించారు. ప్రత్యేకంగా ప్రధాన రహదారులు, క్రాస్ రోడ్లు, బిజీ సెంటర్లు, మార్కెట్ ఏరియాల్లో కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవసరం అని తెలిపారు.కొత్తగా కోరుట్ల లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక డాక్టర్లు ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, ఇతర సంస్థల ప్రతినిధులను ఎస్పీ అభినందించారు. ఈ వ్యవస్థ ప్రజల సహకారం లేకుండా చేయడం చాలా కష్టం అని, మీరు చూపిన చొరవ అభినందనీయం. ఇదే స్ఫూర్తితో కోరుట్ల పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ముందుకు రావాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు,కోరుట్ల సీ.ఐ సురేష్ బాబు, ఎస్.ఐ లు చిరంజీవి, రామచంద్రం, స్థానిక డాక్టర్లు,విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ గెలుపు ప్రతిపక్షాలకు చెంపపెట్టు

**◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి**



**చురకలు విలేకరి, ఎండపల్లి, నవంబర్ 14:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ప్రతిపక్షాలకు చెంప పెట్టు అని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎండపల్లి మండలం కొత్తపేట లో వడ్ల కొనుగోలు సెంటర్ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ప్రజలు భారీ మెజార్టీ ఇవ్వడం తమ ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రజలు అభివృద్ధి,సంక్షేమం చూసి ఓటు వేస్తారని,అబద్ధాలు, తప్పుడు ప్రచారాలతో గెలుపు సాధ్యం కాదని బిఆర్ఎస్ పార్టీ ఇప్పటికైనా గ్రహించుకోవాలని మంత్రి ఎద్దేవా చేశారు. జూబ్లీ హిల్స్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి మరింత బాధ్యత పెరిగిందని , పార్టీ ఇచ్చిన ప్రతి గ్యారంటీని తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు.ఈస్థానిక ఎమ్మార్వో ఎడ్ల అనిల్‌కుమార్,ఆర్ఐ అన్వేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలంధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గూడ రాంరెడ్డి,వైస్ చైర్మన్ గోళ్ల తిరుపతి,కాంగ్రెస్ నాయకులు రామ్మోహన్ రావు,పుదారి రమేష్, పోలోజు శ్రీనివాస్ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ భూముల కబ్జా...!

**మొదటి పేజీ తరువాయి....**

**కొత్త బస్టాండ్ సమీపంలో రూ. కోట్లలో విలువ..**

జగిత్యాలలోని కొత్త బస్టాండ్ ఇన్ గేట్ ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ 138 లో రెవిన్యూ రికార్డుల ప్రకారం మున్సిపల్ లోకల్ ఫండ్ కు చెందిన భూమి ఉంది. అందులో 20 గుంటల భూమి కిబాలతో మున్సిపల్ నుండి తాము కొనుగోలు చేసినట్లు కొందరు పేర్కొటుండగా ఈ భూమి విషయంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి అది మున్సిపల్ భూమే అని ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ అదే సర్వే నెంబర్ లోని భూమి నుండి కొంత భూమి అగ్ని మాపక శాఖకు కేటాయించగా అగ్ని మాపక శాఖ కార్యాలయం, అదేవిధంగా చిల్డ్రన్స్ పార్క్ ను మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. చిల్డ్రన్స్ పార్క్ కు ప్రధాన ద్వారం కొత్త బస్టాండ్ నుండి యావర్ రోడ్, పాత బస్టాండ్ కు వెళ్లే దారి వైపు ఉండగా ఇంకో గెట్ కొత్త బస్టాండ్ నుండి ఎల్. జి. రామ్ లాడ్జి వైపు వెళ్లే దారి లో ఉండగా ఆ వైపు, మున్సిపల్ పార్క్, అగ్ని మాపక శాఖకార్యాలయం కు వెనుక వైపు ప్రధాన రహదారి కు అనుకోని ఉన్నా రోడ్ ప్రక్కన మున్సిపల్ కు చెందిన కొన్ని కోట్ల రూపాయలు విలువచేసే భూమిలో కొందరు వ్యక్తులు షెడ్లు వేసి ఎలాంటి అద్దె అగ్రిమెంట్ లేకుండానే వారి ఆధీనంలో ఉంచుకున్నారు. భూముల విలువ పెరగ డంతోపాటు బస్టాండ్ ఎదురుగా ఉండడం, బిజినెస్ ఏరియా కావడంతో ఇక్కడి నుంచి వారు కదలడం లేదు. మున్సిపల్ భూమిలో, ఆక్రమించుకున్న దుకాణాలను కొందరు అద్దెకు ఇస్తూ వేల రూపాయల కిరాయిలు వసూలు చేసుకుంటున్నారు. దీంతో ఎదురుగా ఆర్టీసీ అధికారులు నిర్మించిన కాంప్లెక్స్ లోని షెటర్లకు డిమాండ్ కూడా పడిపోయింది. కబ్జా రాయుళ్ల చేతుల్లోని మున్సిపల్ భూమి తమది కాదనే భావనలో మున్సిపల్ యంత్రాంగం ఉండటం, జిల్లా యాంత్రాంగం కూడా ఈ భూమి వ్యవహారంలో దశబ్దాలుగా పట్టించుకున్న దాఖలాలు లేవనే విమర్శలు ఉన్నాయి. సర్వే నెంబర్ 138 లోని ఇతర ప్రభుత్వ భూమి విషయంలో పట్టించకొంటున్న నాయకులు ఈ భూమి అదే నెంబర్ లో పక్కకే ఉన్నా దీనిపై మాట్లాకపోవడం ఈ సర్వే నెంబర్ పై వివాదం కొనసాగుతున్న కబ్జా పేరుతా దశబ్దాల తరబడి కోర్టులో కొనసాగుతున్న ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కానీ జిల్లా యంత్రాంగం పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తుంది. కబ్జా కొరల్లో ఉన్నా ప్రభుత్వ భూమిలో కమర్షియల్ కాంప్లెక్ నిర్మిస్తే రూ. లక్షల్లో అద్దెలు వచ్చే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా ఇక్కడ సాప్స్ ఏర్పాటు చేసుకున్న కొందరు వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారి అండదండలు ఉండడంతోనే అధికా రులు ఆ భూముల జోలికి వెళ్లడం లేదని విమర్శలు ఉన్నాయి.

**పార్క్ మరో గేట్ మూసివేత....**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల పార్క్ లోని వెనుక వైపు ఏర్పాటు చేసిన మరో గేట్ ను గత రెండు దశబ్దాల క్రితం మూసివేసి వాటికి అడ్డంగా షెడ్లు వేసుకొని కబ్జా చేయడం తో పార్క్ కు చెందిన మరో ద్వారం మూసివేసిన మున్సిపల్ పాలకులు కానీ, పాలక వర్గాలు కానీ కొన్ని దశబ్దాలు గా దీనిపై నోరు విప్పక పోవడం శోచనీయం. ఈ గేట్ మూసివేసి కబ్జా చేయడం తో కొత్త బస్టాండ్ వైపు నుండి పార్క్ లోకి సులువుగా వచ్చే వారికి రద్దీ రోడ్ దాటి దూరంగా వెళ్లవలసి వస్తుంది.

**కమర్షియల్ కాంప్లెక్స్ లతో భారీగా ఆదాయం..**

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూములతో పాటు ఖాళీగా ఉన్న మున్సిపల్ ఇతర ప్రభుత్వ భూములను గుర్తించి కమర్షియల్ కాంప్లెక్సులు నిర్మించాలని డిమాండ్లు కొంతకాలంగా వినిపిస్తున్నాయి. ఇలా చేయడం ద్వారా విలువైన భూములను కబ్జాదారుల బారీ నుంచి కాపాడవచ్చు. అంతే కాకుండా ఆయా ప్రభుత్వ శాఖలకు భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉందని, కబ్జాలకు గురి కాకుండా ఉంటాయని జగిత్యాలవాసులు కోరుతున్నారు. అయితే మున్సిపల్ జాగాల కబ్జా వ్యవహారంపై జిల్లా స్థాయి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కానీ, మున్సిపల్ కమిషనర్ కానీ స్పందించక పోవడం విమర్శలకు తావిస్తుంది. గత పది రోజులుగా సర్వే నెంబర్ 138 చుట్టు ఆరోపణలు వస్తున్నా, అదనపు కలెక్టర్, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ నేతృత్వం వహిస్తుండటం, టిపిఓ, సర్వే విభాగం ఇన్స్పెక్టర్, డిఐలు పలు దఫాలుగా సర్వే ను మ్యానువల్ గా, డిజిటల్ గా జిపిఆర్ఎస్ ద్వారా నిర్వహించిన ప్రధాన రహదారి ప్రక్కనే సర్వే నెంబర్ 138లో నడిబొడ్డున కోట్ల రూపాయల విలువ చేసే మున్సిపల్ భూమి విషయంలో ప్రజాప్రతినిధులు కానీ రాజకీయ పార్టీల నాయకులు కానీ నోరు విప్పక పోవడం పై విమర్శలు వస్తున్నాయి.

# టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో ఒకే పత్రిక సంస్థ విలేకరుల డమ్మీ కమిటీ

## -జగిత్యాలలో అన్ని పత్రికలలో పనిచేస్తున్న విలేకరులతో ఏర్పడిన అసలు కమిటీ ఆగ్రహం

**చురకలు విలేఖరి,జగిత్యాల, నవంబర్ .14 :** తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) పేరుతో జగిత్యాల జిల్లాలో ఒకే పత్రిక సంస్థ విలేకరులు అని చెప్పుకొని తిరుగుతున్న కొంతమంది వ్యక్తులు తాము అధ్యక్షులు, కార్యదర్శులమని తప్పుడు ప్రచారం చేస్తూ, సంఘ నిర్మాణానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని టి డబ్ల్యు జే ఎఫ్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది.సంఘ ఐక్యతకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తున్న వారిపై రాష్ట్ర కమిటీ ఇప్పటికే చర్యలు తీసుకుని సస్పెన్షన్‌లు విధించిన విషయం తెలిసినదే.ఇలాంటి చర్యలను టీడబ్ల్యూజేఎఫ్ ఇకపై సహించదని జిల్లాలో అన్ని పత్రికల లో పనిచేస్తున్న విలేకరుల తో ఏర్పడిన కమిటీ స్పష్టం చేసింది.జగిత్యాల జిల్లా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి మేనేని రవీంద్రరావు లు బసవ పున్నయ్య పని చేసే ఒకే సంస్థ విలేకరుల పేరుతో చేస్తున్న తప్పుడు ప్రచారాలను కార్యక్రమాలను వివరించారు. టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో చాటుమాటున కొంతమంది బసవ పున్నయ్య పని చేసే సంస్థ విలేకరుల పేరుతో వేసుకున్న డమ్మీ కమిటీలను ప్రచారం చేస్తూ, తమను తాము జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులుగా చూపించుకుంటున్నారు.ఇది సంఘ బైలాస్‌కు విరుద్ధమైన చర్య. వారికి సభ్యత్వం లేదుబీ కాబట్టి వారు సంఘంలో ఏ పదవికీ, ఏ కమిటీకి అర్హులు కారని స్పష్టం చేశారు.సంఘ నియమావళి ప్రకారం మాత్రమే చెల్లుబాటు అయ్యే కమిటీ కొనసాగుతుందని తెలిపారు.టీడబ్ల్యూజేఎఫ్ పేరును రాజకీయ ప్రయోజనాల కోసం వాడు కోవడం, సంఘ కార్యకలాపాలను అపహాస్యం చేయడం అసహ్యకరమైన చర్య అని తెలిపారు.ఇలాంటి తప్పుడు ప్రచారాలకు సభ్యులు లోబడవద్దని విజ్ఞప్తి చేశారు.

**రాష్ట్ర కమిటీ కఠిన నిర్ణయం – యూనియన్ విద్రోహి బసవ పున్నయ్య టీం సస్పెన్షన్.**

సంఘ ఐక్యతకు భంగం కలిగించే చర్యల నేపథ్యంలో రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్యదర్శి పేరుతో కుట్ర రాజకీయాలు చేస్తున్న బసవ పున్నయ్య ను సస్పెండ్ చేసిన విషయం తెలిసినదే. బసవ పున్నయ్య ఒక వర్గాన్ని ఏర్పరచుకుని సంఘం విభజనకు పాల్పడినందున, అతనిని టీడబ్ల్యూజేఎఫ్ నుండి బహిష్కరించామని వివరించారు.అతను ఏర్పాటు చేసిన అనధికార కమిటీని రాష్ట్ర కమిటీ చెల్లనిదిగా ప్రకటించినట్లు కూడా జిల్లా నాయకులు తెలిపారు.జగిత్యాల జిల్లా కమిటీగా తప్పుడు ప్రచారం చేస్తున్న బెజ్జంకి కరుణాకర్ రావు, సామ జీవన్ రెడ్డి, ఆతిక్ లకు టీడబ్ల్యూజేఎఫ్‌లో ఎలాంటి సభ్యత్వం లేదని తెలిపారు.వీరిని సంఘం గుర్తించదని,సంఘ ఐక్యతకు భంగం కలిగించే ప్రయత్నాలు చేస్తున్నందున వీరిని గతంలోనే బహిష్కరించినట్లు జిల్లా కమిటీ స్పష్టం చేసింది.

**చట్టపరమైన హెచ్చరిక ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి**

మా అనుమతి లేకుండా టీడబ్ల్యూజేఎఫ్ పేరును వాడితే అది చట్టపరమైన నేరం అవుతుంది.సంఘ ఐక్యతకు భంగం కలిగించే ప్రయత్నాలు మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము, అని టిడబ్ల్యూజేఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇమ్రాన్,రవీంద్రావులు హెచ్చరించారు .రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు గుర్తింపు లేని వ్యక్తులతో ఎలాంటి అధికారిక లేదా అనధికార సంబంధాలు పెట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు.జగిత్యాల జిల్లాలో చెల్లుబాటు అయ్యే ఏకైక కమిటీ మా ఆధ్వర్యంలోనే కొనసాగుతుంది, అని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు నల్లాల జైపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంజీవరాజు ఆర్.శ్రీనివాస్, బలిజ రాజిరెడ్డి(నేటి ఉదయం), దశరథం(మన తెలంగాణ), ముబీన్(ఆంధ్రప్రభ), జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి తిరునగర్ శ్రీనివాస్ (జ్యోతి), టిడబ్ల్యుఎఫ్ జిల్లా కమిటీ నాయకులు కాసం శ్రీనివాస్ రెడ్డి(ప్రజా క్రాంతి), ఉత్తం మహేష్(సూర్య),అనంతుల కాంతారావు(తెలంగాణ శక్తి), బాస మహేష్ పటేల్(జనం పవర్),నరేందర్ రావు (ప్రజా సాక్షి),రాగం రమేష్, వీర్ల కిషన్ రావు(నేటి కేసరి),చింత గంగాధర్ (మెట్రో ఈవినింగ్),ఎం.శ్రీనివాసరావు (ద ఫ్రీడమ్ ప్రెస్ ఇంగ్లీష్ డైలీ), ఆముద లింగారెడ్డి(పృథ్వి డైలీ),పిప్పరి శ్రీనివాస్ (మనం), మాకు రాజలింగం(జనం సాక్షి),ముల్క రాజేశం(న్యూస్ పవర్), కొప్పుల శ్రీధర్(క్రైమ్ న్యూస్), వేముల కృష్ణ (క్రైమ్ న్యూస్),భూమి వేణుమాధవ్ (ప్రజా సాక్షి),కడలి మోహన్రావు(తెలంగాణ వాణి), చందన్ కుమార్ (న్యూస్ 9), ఎం.గంగాధర్(తెలుగు ప్రభ), ప్రవీణ్ ( మెట్రో), తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమమే

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గెలుపుకు నిదర్శనం

## -కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



**చురకలు ప్రతినిధి కోరుట్ల నవంబర్, 14 :** కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సంబరాలను కోరుట్ల పట్టణ బస్టాండ్ సమీపాన గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు అనంతరం కార్గిల్ చౌరస్తా వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి వెంకటేశ్వర దేవాలయం వద్ద గల నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కటి ఒక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఉప ఎన్నికల్లో గడపగడపకు తీసుకెళ్లడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన జూబ్లీహిల్స్ ప్రజలు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను 24 వేల ఓట్ల పైచిలుకు మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్యలో ఘనంగా బాలల దినోత్సవం



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, నవంబర్ 14 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం కరస్పాండెంట్ బిడారి సతీష్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుక ఘనంగానిర్వహించారు. భారత తొలి ప్రధాని పండిత జవహర్ లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పాఠశాల లో విద్యార్థులు స్వయం పాలన లోభాగంగా విద్యార్థులు ఉపాధ్యా యులుగామారిపాఠశాలవిధులు విజవంతంగా నిర్వహించి మెప్పించారు.చిన్నారులకు చిత్రలేఖనం,ఆటలు, పాటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సతీష్ బాలల దినోత్సవం ప్రాముఖ్యత గురించివివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేసి తమ లక్ష్యాన్ని సాధించు కోవాలని సూచించారు.చిన్నారులు ప్రదర్శించిన "నాన్నపాత్ర"నాటిక ప్రదర్శన పలువురిహృద యాలను కదిలించింది. నాటిక ప్రదర్శించిన విద్యార్థులను కరస్పాండెంట్ సతీష్, ఉపాధ్యా యులు అభినందించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాఠశాల వైస్ ప్రిన్సిపల్ జ్యోతి, రాజేష్, సమత , ఆండాళ్, రజిత, కళ్యాణి, సంధ్య, మల్లీశ్వరి, రజిత , అంజలి,మంజు భార్గవి, నవ్య, అనూష, సాహితి, శిరీష, స్వప్న, సువర్ణ, శిరీష, అనిత, మానస,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేరళ (ఇ/మి) హైస్కూల్‌లో అట్టహాసంగా బాలల దినోత్సవ వేడుకలు




**చురకలు ప్రతినిధి కోరుట్ల,నవంబర్,14 :** కోరుట్ల పట్టణంలోని కేరళ (ఇమ) హైస్కూల్ మందు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత మొట్ట మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ సెలెన్ బారి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులందరికీ చిత్రలేఖనం,పోస్టల్ మేకింగ్,కథలు చెప్పడం,పాంటలు,నృత్య పోటీలు నిర్వహించారు.ఈ పోటీలలో గెలిచిన వారికి కేరళ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ ఎంఏ భారీ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం ఏ.బారి మాట్లాడుతూ మన భారత దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా మన దేశమంతా ఈ బాలల దినోత్సవం జరుపు కుంటామని బాలల దినోత్సవ వేడుకలు జరుపు కొనడం వెనుక గల కారణం,గొప్పదనంను పిల్లలకు రాబోయే తరాలకు బావి భారత నిర్మాతలుగా మారాలని సందేశమిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ భారీ,ప్రిన్సిపాల్ సెలెన్ భారీ,ఛైర్మన్ ఎం ఏ.హది ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు.

# జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్ సంబరాలు



**చురకలు విలేకరి,ధర్మపురి,నవంబర్ 14 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్మపురి పట్టణంలోని నంది చౌక్ వద్ద టపాసులు పేల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రజా సంక్షేమ పాలనకు ప్రజలు పట్టం కట్టారని, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీని గెలిపించాయన్నారు. ఈ కార్యక్రమంలో ముండల అధ్యక్షుడు. సంఘనబట్ల దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేష్, నాయకులు చిలుముల లక్ష్మణ్, సింహరాజు ప్రసాద్, రాండేని మొగిలి, నేదునూరి శ్రీధర్, సుముక్, ఒజ్జల లక్ష్మణ్, కాశెట్టి రాము, మాదాసు మల్లేష్, దాసరి పురుషోత్తం, బొల్లారం పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విజయంతో సంబరాలు

## -మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 14 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడం పై హర్షం వ్యక్తం చేస్తూ మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించారు. జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ నుండి స్థానిక తహసీల్ చౌరస్తా వరకు కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా తరలి వెళ్లారు. టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిరట్లో విజయంతో ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీఅన్ని స్థానాల్లో విజయం సాధిస్తుందన్నారు.

# సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించాలి

## -జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 14 :** సైబర్ నేరాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం మెట్ పల్లి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను, పరిసరాలను ఎస్పీ తనిఖీ చేశారు. డిఎస్పీ కార్యాలయానికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ బుక్, క్రైం రికార్డు, రిజిస్టర్ లను పరిశీలించారు.సబ్ డివిజన్ పరిధిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్‌ను,పెండింగ్, ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. గ్రేవ్ కేసులలో, ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. ఎస్పివో ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. 5ఎస్ ఇంప్లిమెంటేషన్ను పరిశీలించి ఫైళ్లు సక్రమమైన పద్ధతిలో ఉంచాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లో శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా సిఐలు, ఎస్సైల ద్వారా చర్యలు తీసుకోవాలని రాములుకు సూచించారు. తరచుగా సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయ చేసే వారిపై నిఘా ఏర్పాటు చేసి తరచూ తనిఖీలు నిర్వహించి గంజాయిని సమూలంగా రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కమ్యూనిటీ పోలిసింగ్లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలన్నారు. సిసి కెమెరాల ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిఐలు అనిల్ కుమార్, సురేష్ బాబు, ఎస్సైలు కిరణ్ కుమార్, అనిల్, రాజు, చిరంజీవి, శ్రీధర్ రెడ్డి, నవీన్, రామచంద్రం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని నెహ్రూకు ఘన నివాళ్లు



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 14 :** భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని కొత్త బస్టాండ్ చౌరస్తాలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మెగాజాబ్ మేళా విజయవంతం



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 14 :** జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతో ప్రముఖ మొబైల్ ఫోన్ విడిభాగాల తయారీ కంపెనీ ఫాక్స్ కాన్ కం పెనీ లో బ్లూ ఓషన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ కంపెనీ జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళా విజయవంతమైంది. 1000 మంది మహిళా నిరుద్యోగులు పాల్గొనగా దాదాపు 350 మంది ఫాక్స్ కాన్ కంపెనీ లో ఉద్యోగాలు పొందారని నిర్వాహకులు తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారికి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం నియామక పత్రాలు పొంది విధుల్లో చేరడానికి జగిత్యాల నుండి బస్సులను ప్రారంభిస్తారని తెలిపారు.ఉద్యోగాలు సాధించిన మహిళా నిరుద్యోగులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**చురకలు విలేకరి, గొల్లపల్లి, నవంబర్ 14 :** గొల్లపల్లి మండలంలోని రంగా ధామునిపల్లి గ్రామానికి చెందిన ఈర్తి హనుమంతు (47) అనే వ్యక్తి శుక్రవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హనుమంతు గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని, అతని మానసిక పరిస్థితి బాగులేకపోవడంతో గ్రామశివారులోని సూమిడితోటలో ఓ చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని, మృతుని భార్య ఈర్తి మల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జగిత్యాలలో బిజెపి శ్రేణుల సంబరాలు



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 14 :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డిఏ కూటమి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం జగిత్యాల పట్టణ బిజెపి అధ్యక్షుడు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు టపాసులు పేల్చి మికాయిలు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇట్నేని రమేష్, పిల్లి శ్రీనివాస్, సుంకేట సుందర్ రెడ్డి, సాంబారి కళావతి, గుంటుక సదాశివ్, ఆముద రాజు, సిరికొండ రాజన్న, సుంచు సురేష్, ధోనికేలా నవీన్, జింబర్తి దివాకర్, సుధావేణి మహేష్, మర్రిపల్లి సత్యం కాయతి శంకర్, చిట్యాల రాము, గుండేటి గోపి, రాపర్తి రాజు, వైకుంఠం, గొల్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, నవంబర్ 14 :** గొల్లపెల్లి మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి మిఠాయి పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీవు సంతోష్, మాజీ సర్పంచ్ లు రేవెళ్ల సత్యనారాయణ గౌడ్, చిర్ర గంగాధర్, ఈర్నాల రాజేశ్వరరావు, రెవెల్ల లింగయ్య, మాజీ ఎంపీటీసీ దాసరి తిరుపతి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి తిరుపతి, అత్తైన శివయ్య, కట్ట లక్ష్మణ్ రావు, కొక్కుల జలంధర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పరామర్శ

**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 14 :** రాయికల్ మండలం భూపతిపూర్, మైతాపూర్ గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను శుక్రవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు తలారి రాజేష్,కొయ్యడి మహిపాల్, సాగర్, రాజేందర్ రెడ్డి,కాశిరెడ్డి,శ్రీనివాస్ గౌడ్,గంగమల్లయ్య,కిష్టయ్య,రాజు సత్యనారాయణ,వేణుగోపాల్,బాబు,కొల్ల బుచ్చిరెడ్డి,నారాయణ,నర్సయ్య, లక్ష్మీనారాయణ,బాలయ్య,పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యాలకు అనుగుణంగా చదవాలి



**చురకలు విలేకరి,జగిత్యాల, నవంబర్ 14 :** విద్యార్థులు లక్ష్యాలకు అనుగుణంగా చదవాలని శాదన్ ఎడ్యుకేషన్ సోసైటీ డైరెక్టర్ రహేమాన్ షరీఫ్ అన్నారు. శుక్రవారం డా. విఆర్కె. కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో ఓరియెంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలకు అనుగుణంగా చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యార్థులు నూతన సాంకేతికత పట్ల అవగాహన పెంపోందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రో.డా.దండు రామకృష్ణ,డా.పి.శశిధర్,డా. హెచ్.పరమేశ్వర్, మీర్ ఖాజీం అలీ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలకు స్మార్ట్ టివి బహుకరణ



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 14 :** ధర్మపురి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రామయ్యపల్లెలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం జరిపారు. తల్లిదండ్రుల ఉపాధ్యాయ సమావేశం నిర్వహించగా, గ్రామానికి చెందిన ఊరేడి జయరర్ పాఠశాలకు రూ.15 వేల విలువ గల స్మార్ట్ టెలివిజన్ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి భీమయ్య, ఉపాధ్యాయులు మసూద్ బెగ్, శ్రీలత, సిఆర్ పి శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, నవంబర్ 14 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడంతో శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు యమ రాజయ్య, ఎండి సాకీర్, కొమిరెడ్డి లింగారెడ్డి, పూదరి నర్సాగౌడ్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్, యూత్ కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షుడు బెట్టి లక్ష్మణ్, పుల్లూరి వెంకటేష్, నాయకులు నరేష్, బుర్ర మహేందర్, కంబ సురేష్, రాజగోపాల్ జాకీర్, షకీల్, బర్ల సురేష్, బోడ్డ ఆనంద్, కంభం నాగరాజ్ కంభం నాగరాజ్, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్కుల పంపిణీ



**చురకలు విలేకరి, మెట్ పల్లి, నవంబర్ 14 :** మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా వంజరి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మల శంకర్ విద్యార్థులకు నోట్ బుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, నర్సింగరావు, కిషన్, రమేష్, గంగోని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్‌ను గెలిపించిన జూబ్లీహిల్స్ ఓటర్లకు కృతజ్ఞతలు

**-పది సంవత్సరాల కాలంలో కెసిఆర్ చేయని అభివృద్ధి సంక్షేమం పథకాలు సి ఎం రేవంత్ రెడ్డి చేసి చూపుతారు**

**-కాంగ్రెస్ పార్టీని బదనాం చేయడానికి బీఆర్ఎస్ పార్టీ పంచిన బాకీ కార్డులను ప్రజలు తిరస్కరించారు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 14 :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా గెలిపించిన ఓటర్లకు ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట పాత బస్టాండులో నవీన్ యాదవ్ గెల్పొందిన శుభ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి సీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నవీన్ యాదవ్ కు ఒక్క సారీ అవకాశం ఇస్తే ఒక వైపు అబివృద్ధి మరో వైపు సంక్షేమం చేసి సి ఎం రేవంత్ రెడ్డి,చూపుతారన్నారు, 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో జూబ్లీ హిల్స్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మంచినీటి ఇబ్బందులు ఏర్పడ్డాయని ఎన్నికల ప్రచారంలో జూబ్లీహిల్స్ ప్రజలు తమకు తెలిపారన్నారు.రేషన్ కార్డు లేనివారికి ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని,ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి చదువుకున్న పిల్లలకు ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రజా పాలనను చూసి ఓర్వలేక బదనాం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ బాకీ కార్డుల పేరుతో జూబ్లీహిల్స్ ఓటర్లకు పంచిపెడితే ప్రజలు తిరస్కరించి వారిని నమ్మలేదన్నారు.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య మాట్లాడుతూ ఒక నెల రోజుల ముందు నుండి సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పారు.మాజీ క్రికెట్ క్రీడా కారుడు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అజారుద్దీన్‌కు మంత్రిని చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు, కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి చేసే పార్టీ అని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ విప్పు వేములవాడ ఎమ్మెల్యేఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు ఎర్రగడ్డ ఎనిమిది డివిజన్లో ఇన్చార్జి నాయకత్వం వహించి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రభుత్వ విప్పు వేముల వాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలు ఎర్రగడ్డలోని ఎనిమిది బూతులకు ఇన్చార్జిలుగా తీసుకొని నవీన్ యాదవ్ గెలుపు కోసం తామందరం కృషి చేయడం జరిగిందని అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మంత్రి అజారుద్దీన్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌లు కలిసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి కృషి చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయ్,ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి పట్టణ అధ్యక్షులు బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి పాల్గొన్నారు.

### ఆయిల్ పామ్ మొక్క ఒక్కసారి నాటితే...

# 30 ఏళ్ళు వరకు దిగుబడి ...



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 14 :** తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలను అందించే ఆయిల్‌పామ్ పంట సాగుపై రైతులు దృష్టి సారించాలని, ఆ దిశగా రైతులకు అవగాహన కల్పించాలని పెద్దపెల్లి కలెక్టర్ ఆదేశించారు .అందులో భాగంగా మన కన్నాల పాక్స్ అద్వర్యం లో శుక్రవారం కన్నల గ్రామం లో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.పెద్దపల్లి జిల్లా లో వరి ప్రధానమైన పంట కానీ వరి తో పోలిస్తే ఆయిల్ పామ్ పంట లాభాలు దృశ్య గత 2021-22 నుం డి ఇప్పటి వరకు మన పాలకుర్తి మండలం లో 240 ఎకరా లు ఆయిల్ పామ్ పంట సాగు లో వచ్చినట్లు వివరించారు , ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి మన మండలం కు 200 ఎకరా ల లక్ష్యం నిర్దేశించారు.కొత్త రైతుల ప్రోత్సాహానికి పంట పై అవగాహనా కల్పించారు, దీనికి కోతులు మరియు అడవి పందుల బెడద ఉండదు మరియు ఆయిల్ పామ్ మొక్క ,తక్కు వ ఎత్తు, తక్కు వ ఆకు పొడవు, అధిక దిగుబడి ఇచ్చే కొత్త వేరైటీ మొలకలను దిగుమతి చేసి రైతులకు అందిస్తున్నారు, కావున రైతు సోదరులు ఈ పంట వైపు మొగ్గు చూపాలని సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బాలురి శశిధర్ , వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ , రామగుండం ఉద్యానవన అదికారి జ్యోతి ,రామగుండం కోపరేటివ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ రిజిస్టర్ బి.నరేష్ ,ప్లాంటేషన్ ఆఫీసర్ ప్రశాంత్ మరియు అధిక సంఖ్య లో రైతులు పాలుగున్నరు .

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించండి

**-కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14 :** ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి.. సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం చొప్పదండిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్ పరిశీలించి రోగుల వివరాలు తెలుసుకున్నారు. డెలివరీ రూమ్, వార్డులు, మందులు ఇచ్చే గది పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడున్న పేషంట్లను వైద్య సేవలు ఎలా అందుతున్నాయి.. అవసరమైన మందులు సిబ్బంది అందిస్తున్నారా అని తెలుసుకున్నారు.సౌకర్యాలు సద్వినియోగం చేసుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని మెడికల్ ఆఫీసర్ శ్రీకీర్తనకు సూచించారు. చికిత్స, పరీక్షల కోసం ఆస్పత్రికి వచ్చేవారి ఆధార్,ఫోన్ నెంబర్ తీసుకోవాలన్నారు .ఆస్పత్రిలో ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద వైద్య పరీక్షలు చేసుకునే వారి సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. శుక్రవారం ఆరోగ్య మహిళ కింద 76 మంది పరీక్షలు చేసుకున్నట్లు కలెక్టర్‌కు సిబ్బంది వివరించారు. రికార్డులను సరిగా మెయింటెన్ చేస్తూ.. ఆస్పత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో డీఎంహెచ్ఓ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఎంపీడీవో వేణుగోపాల్ రావు, తహసీల్దార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సిబ్బంది ఉన్నారు.

## జూబ్లీ హిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుపై నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14 :** జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిచినందుకు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద సంబరాలు జరిపారు.సంబరాలలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి బ్యాండు కొట్టి,టపాసులు కాల్చి, స్వీట్లు పంచి కార్యకర్తలు నాయకులతో కలిసి డ్యాన్స్ చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి జూబ్లీ హిల్స్ ప్రజలు పట్టం కట్టారని రాబోయే రోజుల్లో నగరపాలికలతో పాటు అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే రిజల్టు ఉంటుందని అన్నారు.టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగిస్తోందని కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,లక్ష్మణ్ కుమార్ మరియు ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుండి జూబ్లీ హిల్స్ లో పని చేసిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు నరేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.సంబరాలలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బ్యాండ్ వాయిస్తూ నినాదాలు చేస్తూ ఉత్సాహంతో డ్యాన్స్ చేస్తూ సంబరాలు జరిపారు.

## పాలకుర్తి మండలంలో బాలల దినోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 14 :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్ శ్యామ్ దాస్ గ్రామపంచాయతీ పరిధిలో గల యూనివర్సల్ ఐఐటి పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ పాఠశాల అయిన "యూనివర్సల్ ఐ.ఐ.టి ఫౌండేషన్ పాఠశాలలో ఘనంగా జరుపుకున్న, "బాలల దినోత్సవ వేడుకలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి.శుక్రవారం రోజున "బాలల దినోత్సవం" (చిల్డ్రన్స్) సందర్భంగా యూనివర్సల్ పాఠశాల" విద్యార్థులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు జాతీయ నాయకులలో ఒకరైన జవహర్లాల్ నెహ్రూ వేష దారణలో వచ్చి అందరిని అలరించారు.విదార్థులు సాంస్కృతిక సృత్యాలు, ఫ్యాషన్ తో, ఉపన్యాసాలు ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్ మరియు ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అఫ్జల్ విద్యార్థులను -అభినందించారు.

## ఘనంగా బాలల దినోత్సవం




**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 14 :** వీణవంక మండలం హిమ్మత్ నగర్ ఎంపీ యూపీఎస్ పాఠశాలలో జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించి, నవంబర్ 14 సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు భారతదేశానికి తొలి ప్రధానమంత్రిగా పిల్లలకు ఎంతో ఇష్టమైన జోహార్ లాల్ నెహ్రూ గారిని చాచా నెహ్రూ అని పిలుచుకుంటారని హెచ్ఎం గోనె సత్యం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేణు రవళి అంగన్వాడీ టీచర్లు లావణ్య స్వరూప , విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పురుషులతో సమానంగా రాణిస్తున్న మహిళా పోలీసు కానిస్టేబుళ్లు

**-కరీంనగర్ పోలీసు కమీషనరేట్‌లోని బ్లూ కోల్ట్స్ విభాగంలో ఆత్మస్థైర్యంతో ముందుకు సాగుతున్న మహిళా పోలీసులు ప్రజలతో పెంపొందుతున్న సత్సంబంధాలు**

**-పోలీసులకు సహకరిస్తున్న అన్నీ వర్గాల ప్రజలు - కరీంనగర్ పోలీసు కమీషనర్ - గౌష్ ఆలం**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14 :** నేరాల నియంత్రణ, సమాచారం అందిన వెంటనే నేరస్థలానికి చేరుకొని సత్వర సేవలందించడం కోసం కరీంనగర్ కమీషనరేట్ లో 2016 డిసెంబర్ 04 వ తేదీన హైదరాబాద్ పోలీసు కమీషనరేట్ తరహా బ్లూ కోల్ట్స్ సేవలు కరీంనగర్ పోలీసు కమీషనరేట్ వ్యాప్తంగా అప్పటి పోలీసు కమీషనర్ అయిన వి. బి. కమలాసన్ రెడ్డి ప్రారంభించారు. ఈ విభాగం ఏర్పాటుకు ముందు ఎక్కడైనా నేరం జరిగితే , పోలీసులకు సమాచారం తెలిసి వారు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి అరగంట నుండి గంట సమయం పట్టేది. ఈ సమస్యను నివారించి, ప్రజలకు అత్యవసర సమయాల్లో, క్షణాల్లో నేరాలు జరిగిన సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకునేలా బ్లూ కోల్ట్స్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారు. అయితే



ఈ సేవలు ప్రారంభించి పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చిన అనంతరం పోలీసులు అత్యవసర సమయాల్లో బాధితులను చేరుకునే సమయము దూరాన్ని బట్టి 05 నుండి 10 నిమిషాలకు తగ్గింది. ప్రస్తుతం కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా బ్లూ కోల్ట్స్ పోలీసులు స్పందించి, సంఘటన స్థలానికి చేరుకునే సమయం సగటున 07 నిమిషాలుగా వుంది. ఈ బ్లూ కోల్ట్స్ విభాగానికి చెందిన పోలీసులు తమ విధుల్లో భాగంగా వారి వారి పరిధిల్లోని అన్ని వర్గాల ప్రజలను సమావేశపరిచి (కమ్యూనిటీ మీటింగ్స్) ప్రస్తుతం సమాజంలో రోజురోజుకూ పెరిగిపోతున్న సైబర్ నేరాలు వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ నేరానికి గురైతే వెంటనే మొదటి గంటలోపే (గోల్డెన్ అవర్ లో) 1930 కి ఫోన్ చేసి తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసేలా చర్యలు తీసుకునే అంశాలతో పాటు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన కలిగే నష్టాలూ , రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలిగే నష్టాలూ, మహిళల భద్రత, ఒంటరిగా ప్రయాణ సమయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సోషల్ మీడియా వేదికగా జరిగే మోసాలపై, నేరాల నియంత్రణ కొరకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు మరియు కమీషనరేట్ వ్యాప్తంగా పోలీసులు తీసుకుంటున్న సంస్కరణల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుంది. అంతేకాకుండా నేరాల నిరయంత్రణ మరియు ఛేదనలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను స్థానిక ప్రజలకు వివరించడం, వాటి ఏర్పాటుకు కృషి చేస్తారు. అయితే గతంతో పోలిస్తే పోలీసుశాఖలో మహిళా పోలీసుల సంఖ్య క్రమంగా పెరగడం జరిగింది. అందుకుగాను మహిళా పోలీసుల వృత్తి నైపుణ్యం పెంపొందించేందుకుగాను పోలీసు స్టేషన్లో నిర్వహించే విధులతోపాటూ, క్షేత్రస్థాయిలో సైతం విధులు నిర్వహించాలని ప్రస్తుత పోలీసుకమీషనర్ గౌష్ ఆలం నిర్ణయించారు. అందులో భాగంగా గత సెప్టెంబర్ నెల 26వ తేదీ నుండి కమీషనరేట్ వ్యాప్తంగా మహిళా పోలీసులను బ్లూ కోల్ట్స్ విధుల్లో వినియోగించే కార్యక్రమాన్ని సీపీ అధికారికంగా ప్రారంభించారు. అయితే మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసులు విధుల్లో భాగంగా నిర్వహిస్తున్న స్థానిక సమావేశాలు సత్ఫలితాలిస్తున్నవని, అన్నీ వర్గాల ప్రజలు పోలీసులకు సహకరిస్తున్నారని తెలిపారు. మహిళా పోలీసు కానిస్టేబుళ్లు, పురుష పోలీసులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. పాయింట్ బుక్ చెకింగ్స్ , రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై ఆరాతీయడం, విలేజ్ పోలీసు అధికారిణిగా రాణించడం, గ్రామ పంచాయితీల వద్ద మరియు పబ్లిక్ ప్లేసుల్లో పోలీసుల ద్వారా పొందే సేవలను గోడపత్రికలు అతికించి స్థానిక ప్రజలకు తెలియజేయడం చేస్తున్నారని సీపీ తెలిపారు.

**సీపీఆర్ విధానం పై శిక్షణ:**

ఇటీవల వయసుతో సంబంధం లేకుండా గుండెపోటుకు గురై మరణిస్తున్న వారి సంఖ్య పెరుగుతున్నట్లు నిత్యం చూస్తూనే వున్నాము. అది దృష్టిలో ఉంచుకుని కమీషనరేట్ లో పనిచేస్తున్న మహిళా పోలీసు అధికారులు మరియు సిబ్బంది అందరికీ గత నెల సెప్టెంబర్ 26వ తేదీన డి.ఎం.హెచ్.ఓ. ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యుల సమక్షంలో కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు అకస్మాత్తుగా గుండెపోటు సంభవించిన వ్యక్తికి ప్రథమ చికిత్సలో భాగంగా సీపీఆర్ నిర్వహించే విధానంపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించామని సీపీ గౌష్ ఆలం తెలిపారు. అయితే క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే మహిళా బ్లూ కోల్ట్స్ పోలీసులు పూర్తి స్థాయిలో సుశిక్షితులుగా తీర్చిదిద్ది విధుల్లో చేర్చామని సీపీ తెలిపారు. అటువంటి సంఘటన ఎదురైతే బాధితులకు సీపీఆర్ నిర్వహించి ప్రాణాలను కాపాడే నైపుణ్యం వారికీ ఉందని సీపీ ఆశాభావం వ్యక్తం చేసారు. రానున్న రోజుల్లో కమీషనరేట్ ప్రజలకు మరింత నాణ్యమైన పోలీసు సేవలు అందించేందుకు మరింత కృషి చేస్తామన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-తల్లి పోషకాహారం తీసుకోవాలి**

**-కుటుంబంలోని అందరూ ఆరోగ్యంగా ఉంటారు**

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-గంభీరావుపేటలో అంగన్వాడీ కేంద్రం ప్రారంభం**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 14 :** గర్భిణులు, బాలింతలు, పిల్లలు అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. గంభీరావుపేటలో రూ. 14 లక్షల నిధులతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. అంగన్వాడిల్లో చదివే విద్యార్థులకు కుట్టించిన యూనిఫాంలను, పోషకాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి చిన్నారికి సమీప అంగన్వాడీ కేంద్రాల్లో చదవాలని, కేంద్రాల్లో అందించే కోడి గుడ్లు, బాలామృతం, అన్నం ఇతర పోషకాహారాన్ని వారికి తినిపించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్న పిల్లలు ఆటల్లో, చదువులో రాణిస్తారని వివరించారు. పిల్లలు బడి బయట ఉండవద్దని, రోజూ అంగన్వాడీ కేంద్రాలకు రావాలని, చేతులు శుభ్రం చేసుకోవాలని, తినాలని, ఆదుకోవాలని సూచించారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి, అంగన్వాడిలో మూడు నెలలపాటు పోషకాహారం ఇవ్వాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు మునగ ఆకు, నువ్వులు, ఇతర కూరగాయలు, కోడి గుడ్లు, పాలు ఆహారంలో భాగం చేసుకుంటే మందులు అవసరం ఉండదని స్పష్టం చేశారు. ప్రతి ఇంట్లో మహిళలు



పోషకాహారం తీసుకోవాలని, వారు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం అంతా బాగుంటుందని తెలిపారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన**

గంభీరావుపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ధాన్యం నిల్వలు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రైస్ మిల్లులకు తరలించారో అధికారులతో ఆరా తీశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగన్వాడి టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి కుటుంబానికి టేమ్రిస్ టీచర్స్, సిబ్బంది ఆర్థికసాయం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14 :** కరీంనగర్ రూరల్ మండలం మొగ్దుంపూర్ గ్రామ శివారులోని మైనారిటీ గురుకుల పాఠశాల కరీంనగర్ బాలుర-3లో ఇంటర్ చదువుతున్న నదీమోద్దీన్ అనే విద్యార్థి ఇటీవలే ప్రమాదవశత్తు లారీ డీకొని రోడ్డు ప్రమాదంలో మరణించిన నేపథ్యంలో శుక్రవారం బాలల దినోత్సవం రోజున సదరు విద్యార్థి కుటుంబానికి కరీంనగర్ బాయ్స్-3 కళాశాల తరుపున ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ తెలిపారు. ఈ ఆర్థిక సాయం అందించడంలో కరీంనగర్ బాయ్స్- 3తో పాటు కరీంనగర్ బాయ్స్- 1, కరీంనగర్ బాయ్స్ - 2, కరీంనగర్ గర్ల్స్ -2, సిరిసిల్ల గర్ల్స్ కళాశాలలోని ప్రిన్సిపాల్స్ మరియు ఉపాధ్యాయులు కలిసి 150000 (ఒక లక్ష యాభై వేలు) రూపాయలను సమీకరించి బాయ్స్-3 ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్, బాయ్స్- 1 ప్రిన్సిపాల్ మహేష్, బాయ్స్ -2 ప్రిన్సిపాల్ సురేష్, విజిలెన్స్ అధికారులు అక్రమ్ పాషా, ఇంతియాజ్ ఖాన్ కలిసి మృతి చెందిన విద్యార్థి నదీమోద్దీన్ చెల్లెలికి అందచేశారు. తమ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ కు, ఉపాధ్యాయ బృందానికి నదీమోద్దీన్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మానవతా దృక్పథంతో ఆలోచించి మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రెండు దన్నుగా నిలవడానికి అహర్నిశలు కృషిచేసి, తమకు తోచినంతగా ఆర్థిక సాయం అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కరీంనగర్ జిల్లా శాఖ టేమ్రిస్ ఉపాధ్యాయ బృందానికి సిబ్బందిని ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అభినందించారు.

# టీఆర్పీ జిల్లా అధ్యక్షుడిగా కాసిపేట ఉదయ్ నియామకం

**-జిల్లా ప్రధాన కార్యదర్శిగా చల్ల సాయి కృష్ణ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 14 :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీని శుక్రవారం ప్రకటించింది. పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న జారీ చేసిన ఉత్తర్వుల మేరకు,మంథని ఉప్పట్ల గ్రామానికి చెందిన కాసిపేట ఉదయ్ ని జిల్లా అధ్యక్షుడిగా,సుల్తానాబాద్ పట్టణానికి చెందిన చల్ల సాయి కృష్ణను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు పార్టీ ప్రకటించింది. గతంలో తీన్మార్ మల్లన్న టీమ్‌లో జిల్లా ఉపాధ్యక్షుడిగా విస్తృత కార్యక్రమాలు,పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం ఉదయ్‌కి ఉంది. ఆయనకు ఈ కీలక పదవి కట్టబెట్టడం ద్వారా జిల్లాలో పార్టీ కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన కాసిపేట ఉదయ్,తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన టి.ఆర్.పి వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్యేక కార్యాచరణతో జిల్లాలో పార్టీని ముందుకు తీసుకెళ్తానని,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ సత్తా చాటే విధంగా మండల స్థాయి కమిటీలతోపాటు సభలు,సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు. అనంతరం నూతన అధ్యక్ష కార్యదర్శులను తెలంగాణ రాజ్యాధికార పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గుండావేణ స్వామి,అడ్లూరి గంగారం,శివ దాస్,పోల్ దాసరి రాజయ్య, పూరెల్ల శ్రీనివాస్ గౌడ్,భూపెల్లి ప్రసాద్,బెజ్జంకి రమేష్,కందికట్ల రమేష్,మారుతి,మురళి, సాయి,ప్రవీణ్,నర్ల శ్రీనివాస్,నర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (రామగిరి),నవంబర్ 14 :** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అలాగే రైతులు పండించిన ప్రతి వరి గింజను కొనుగోలు చేస్తామని ఇది రైతు ప్రభుత్వం అని కమాన్ పూర్ ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు అన్నారు.శుక్ర వారం మండలంలోనీ,లొంగకేసారం కల్వచర్ల,నవాబ్ పేట,రత్నాపూర్ ,లద్నా పూర్,రాజాపూర్,ముస్త్యాల గ్రామాల్లో ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏ. ఎం. సి చైర్మన్ వైనాల రాజు, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి దాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దన్నారు.ప్రభుత్వం మద్దతు ధరతో రైతులకు మేలు చేసే విధంగా గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉచిత కరెంటు రైతులకు ప్రవేశపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. ప్రతి రైతుకు సౌకర్యకరంగా గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. సన్న వరి ధాన్యానికి 500రూపాయల బోనస్ ఇచ్చిన ఘనత భారతదేశంలో తెలంగాణ రాష్ట్రానికి దక్కిందని పేర్కొన్నారు.గత సర్కార్ పాలు తప్ప ఐదు కిలోల వరకు కోత విధించేవారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ రాణి,వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుగులోతు ప్రవీణ్ నాయక్, సిద్ధం మురళీకృష్ణ,ఆ రెల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ ఎండి మంజూర్, రామగిరి లావణ్య,మాజీ ఎంపీటీసీ చిందం మహేష్, కెక్కెర్ల స్వరూప,ఆ రెల్లి కొండయ్య,ముత్యాల శ్రీనివాస్,వరం రామచంద్రరావు,స్వామిగౌడ్,కాట సత్యం ,లల్లు మరియు సిబ్బంది వైనెల బాపు బత్తుల శంకర్ శ్రీధర్ పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ గడ్డపై ఎగిరిన కాంగ్రెస్ జెండా

**-కార్యకర్తల్లో జోష్, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సంబరాలు**

**-మంత్రి పొన్నం క్యాంప్ కార్యాలయం వద్ద మిఠాయిలు పంచి నృత్యాలు చేసిన కాంగ్రెస్ నాయకులు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 14 :** జూబ్లీహిల్స్ బై పోల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం నేడు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా సంబరాలు మిన్నంటినాయి.హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి, జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారి నివాసం వద్ద డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు, ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి వైద్యులు అంజన్ కుమార్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద జూబ్లీహిల్స్ బై ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 25 వేల భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా నగర కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం పట్ల డప్పు చప్పులతో నృత్యాలు చేస్తూ వ్యాపారులకు ప్రయాణికులకు మిఠాయిలు పంచుతూ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేసిన విజ్ఞప్తి పట్ల జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు స్పందించి రెండున్నరలో కాంగ్రెస్ పార్టీ పరిపాలన పట్ల సంతృప్తి వ్యక్తం చేసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో నిలిచిన నవీన్ యాదవ్ 25 వేల భారీ మెజారిటీతో గెలిపించి, బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు సరైన గుణపాఠం చెప్పారని, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజల తీర్పుతో రాష్ట్రంలో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని,ఈ తీర్పును రాష్ట్ర ప్రజలు తమ తీర్పుగా భావిస్తున్నారని, ఈ గెలుపు వెనుక అభ్యర్థి ఎంపిక ప్రక్రియ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారి సారథ్యంలో మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఆయా ప్రాంతాలకు బాధ్యులుగా నియమింపబడిన వారు కార్యకర్తల కృషి ఉందని, ఇదే స్ఫూర్తితో రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థానాల్లో విజయ బావుటా ఎగురవేస్తామని అన్నారు.ఈ కార్యక్రమాల్లో డీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, నాయకులు కంకణాల అనిల్ కుమార్, అహ్మద్ అలీ, లింగంపల్లి బాబు, రాముడి రాజి రెడ్డి, రాజ్ కుమార్, వెన్నం రజిత రెడ్డి, శరణ్య గౌడ్ ,ఇమ్రాన్, మునిగంటి అనిల్, అబ్దుల్ రెహమాన్, పెద్దిగారి తిరుపతి, దేవేందర్ పటేల్, వాసు, అజీమ్, ముల్కల కవిత, నర్సయ్య,గాంధె కల్పన,గోపాల్ రెడ్డి, కొలగాని అనీల్,శంకర్,హరీశ్, మనోజ్, ఫహద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 14 :** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు బోధించి స్వయం పరిపాలన సెల్ఫ్ గవర్నమెంట్ డే నిర్వహించుకున్నారు.అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కాగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బహుమతులను అందజేశారు.ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, నవంబర్ 14 :** ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో చదవాలని డీఈవో రాము నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆదర్శపాఠశాలను సందర్శించి లైబ్రెరీ, హెల్త్ రూమ్,బ్యూటీ రూంలను స్థానిక ఎంఈవో దేవేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ఆదునిక యుగంలో విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పదోతరగతి విద్యార్థులు కష్టపడి చదివి 550 మార్కులు సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భూమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ మీట్



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 14 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో డాక్టర్ బి.ఎస్.రావు జ్ఞాపకార్థం ప్రీ ప్రైమరీ విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగం గా విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు సంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి మాట్లాడుతూ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం పిల్లల మానసిక మరియు శారీరక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు ఆటల వల్ల పిల్లల్లో మానసిక ప్రశాంతత తో పాటు శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏ.జి.ఎం ముద్రకోల రాజు,ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ నూరి మేడమ్,డీన్ రవీందర్ ఇంచార్జీలు దివ్య,పూర్ణిమ,ఓదెలు,ఏ.ఓ శేఖర్ పి.ఈ.టీ బాపురెడ్డి నరేందర్,ప్రశాంత్, విద్యార్థినివిద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



**చురకలు ప్రతినిధి మెట్‌పల్లి, నవంబర్ 14 :** మెట్‌పల్లి పట్టణంలోని శివాజీనగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెల్ముల శ్రీనివాసరావు విద్యార్థులకు పేట్లు పంపిణీ చేశారు. పట్టణా నికి చెందిన ఇల్లెందుల శ్రీధర్ తన తండ్రి రాజన్న స్మారకార్థం విద్యార్థులకు ప్లేట్లు అందించారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి ఇల్లెందుల శ్రీనివాస్, చంద్రశేఖర్,శ్రీనివాస్,గంగాధర్,ప్రధానోపాధ్యాయులు రామేశ్వర్ పాల్గొన్నారు.

## మృతదేహాన్ని స్వదేశానికి తెప్పించాలని వినతి

**-మంత్రి అడ్లూరిని కలిసిన బాధిత కుటుంబసభ్యులు**



**చురకలు విలేకరి,ధర్మపురి,నవంబర్ 14 :** ధర్మపురి మండలంలోని నేరేళ్లకు చెందిన గుర్రం సురేష్ ఉపాధి కోసం ఇరాక్ వెళ్ళి ఓ కంపెనీలో పనిచేస్తుండగా సెప్టెంబర్ 3న ప్రమాదవశాత్తు మృతి చెందాడు. రెండు నెలలు గడుస్తున్నప్పటికీ మృతదేహం రాకపోవడంతో త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు అక్కడి కం సినీ నుంచి సరైన నష్టపరిహారం అందే విధంగా చూడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ధర్మపురి మండల అధికార ప్రతినిధి, న్యాయవాది జాజాల రమేష్ బాధితుని భార్య సమత తో కలిసి శుక్రవారం రాష్ట్ర సంక్షేమ శాఖ నుంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్కు వినతిపత్రం అందించారు. భార్య, ఇద్దరు పిల్లలు, వృద్ధాప్యాంలో ఉన్న తల్లి చాలా రోజుల నుండి ఆవేదన చెందుతున్నారని మంత్రికి వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నారై అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి బారిటీ కుటుంబం నుంచి వివరాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంఘనబట్ల దినేష్, నేరేళ్ల కాంగ్రెస్ నేతలు జంగిలి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో "జూబ్లీ" జోష్...బీజేపీలో "బీహార్" హెూష్



(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)

జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఉప ఎన్నిక జరిగిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ బి ఆర్ ఎస్ అభ్యర్థి గోపినాథ్ సతీమణి సునీతపై భారీ విజయం నమోదు చేసారు.ఈ ఫలితం రాష్ట్ర రాజకీయాలపై పెను ప్రభావం చూపిందనే అభిప్రాయం వ్యక్తమవు తోంది.ఈ ఉప ఎన్నికలో గెలుపును కాంగ్రెస్,బిఆర్ఎస్‌తో పాటు బిజెపి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. మరోవైపు బీహార్ లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గెలుపు బిజెపి శ్రేణుల్లో హెూష్ నింపింది.

**కాంగ్రెస్ లో జోష్**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. ఇదే స్ఫూర్తితో స్థానిక ఎన్నికల్లో గెలుపొందాలనే ప్రయత్నంలో ఆ పార్టీ నేతలున్నారు. కాగా తమ పార్టీ ఓటమి చెందినప్పటికీ బీజేపీ కంటే బలమైన పార్టీ తమదేనని ఈ ఫలితం తేటతెల్లం చేసిందని, గులాబీ నేతలు ఎంత ప్రయత్నం చేసినా..సి ఎం రేవంత్ రెడ్డిపై, ఆరు గ్యారెంటీలపై ఎన్ని ఆరోపణలు చేసినా.. అవి ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ గెలుపును ఆపలేకపోయాయి.అజారుద్దీన్‌కు వ్యూహా త్మకంగా మైనారిటీ ఓట్ల కోసం ఇచ్చిన మంత్రి పదవి కూడా కాంగ్రెస్‌కు పని చేసిందనే అభిప్రాయం ఉంది.స్థానిక ఎన్నికల్లో ఇదే జోష్‌తో ముందు కు వెళ్లాలని కాంగ్రెస్‌నేతలు భావిస్తున్నారు.

**గులాబీని దెబ్బతీసిన అంశాలివేనా?**

రాష్ట్రంలో అధికారంలో ఉన్న సి ఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత ఉందని ప్రచారం జరిగినప్పటికీ దాన్ని క్యాచ్ చేసుకొని విజయం సాధించడం లో బిఆర్ఎస్ విఫలమైంది.బిఆర్ఎస్ కేటీఆర్, హరీష్ రావుల నేతృత్వంలో పెద్ద ఎత్తున ప్రచారం చేసింది.అయితే గోపినాథ్ సతీమణి, బి ఆర్ ఎస్ అభ్యర్థి సునీతపై ఆమె అత్త, గోపినాథ్ మొదటి భార్య కుమారుడు చేసిన విమర్శలు జనంలో పనిచేశాయా? అన్నదానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం ఒక స్థానానికి జరిగే ఉప ఎన్నిక అయినందున బి ఆర్ ఎస్ అధికారం లోకి ఎలాగు రాదు..కాంగ్రెస్ గెలిస్తే. అభివృద్ధి జరుగుతుందన్న విషయాన్నీ ఓటర్లు పరిగణలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. గులాబీ దళపతి కేసీఆర్ ప్రచారానికి రాకపోవడం, కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ప్రభావం కూడా బిఆర్ఎస్ పై పడిందని తెలుస్తోంది.కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో ఎదుర్కొనే సత్తా బిజెపికి లేదని, కేవలం బిఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, ఇప్పటికైనా కాషాయ నేతలు గుర్తించాలని, అదే ఈ ఫలితం నిరూపించిందని గులాబీ నేతలు చెప్తున్నారు.సునీతకు సానుభూతి పనిచేస్తుందని అనుకున్నప్పటికీ.. గతంలో అసెంబ్లీకి పోటీ చేసిన ఓటమి చెందిన నవీన్ యాదవ్ కే సానుభూతి పనిచేసింది. అభ్యర్థి ఎంపిక కూడా ప్రభావం చూపిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**బిజేపికేమైంది?**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం తామేనని, పట్టణ ఓటర్లలో తమకు పట్టు ఉందని పదేపదే చెప్పుకునే బీజేపీకి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఏమైంది? అన్నది రాజకీయ వర్గాల్లో, అంతర్గతంగా చర్చనీయాంశం అయింది. బీజేపీ కొత్త అధ్యక్షుడు రామచంద్రరావుకు ఈ ఎన్నిక షాక్ ఇచ్చిందనే చెప్పాలి. ఒకవైపు పార్లమెంట్ ఎన్నిలలో 8 స్థానాలు గెలుచుకుని ఉప ఎన్నికలో మాత్రం నామమాత్ర ఓట్లకే ఆ పార్టీ పరిమితమైంది. బీహార్ ఫలితాలు ఆ పార్టీ క్యాడర్లో జోష్ నింపినప్పటికీ.. ఇంటి ఫలితమైన జూబ్లీహిల్స్ ఫలితం తీవ్ర నిరాశకు,నిస్తేజానికి కారణమైంది. ఏదిఏమైనా జూబ్లీహిల్స్ ఫలితం కాంగ్రెస్లో జోష్ నింపితే.. బి ఆర్ ఎస్, బి జె పి ల్లో నిరాశ నింపింది.

## గంజాయి ముఠా గుట్టు రట్టు



**చురకలు క్రైమ్ ప్రతినిధి,కరీంనగర్ , నవంబర్14 :** గంజాయి అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్న కరీం నగర్ రూరల్ పోలీసులు. వివరాల్లోకి వెళ్ళితే శుక్రవారం కరీంనగర్ రూరల్ సిఐ నిరంజనరెడ్డి ఆదేశానుసారం తమ పోలీసు సిబ్బంది,లక్ష్మా రెడ్డి,యస్. ఐ తన కానిస్టేబుల్ మరియు మహిళ సిబ్బందితో గుంటూరుపల్లి,బొమ్మకల్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు గంజాయితో పట్టుబడినట్లు సిఐ తెలిపారు.దుర్శేడ్ గ్రామానికి చెందిన నేరెళ్ల చరణ్, గోపాల్‌పూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి లోకేష్ , మైనర్ బాలుడు కలిసి గంజాయితో తమ యమహా మోటార్ సైకిల్ పై వస్తూ పోలీస్ వారిని చూసి పారిపోయే ప్రయత్నం చేయగా వారిని పట్టుకొని చూడగా వారి మోటార్ సైకిల్ పై ఉన్న కవర్లో గంజాయి లభించింది. ఆ తరువాత విచారణ చేయగా పై ముగ్గురు వ్యక్తులు పరిచయస్తులు మరియు స్నేహితులు.చదువులు మధ్యలోనే మానివేసి జల్సాలకు అలవాటుపడి,అదే క్రమములో వారి అవసరాలను తీర్చుకొనుటకు గంజాయి ని మరో వ్యక్తి నుండి కొనుకొని వచ్చి కరీంనగర్ లోని చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో అమ్ముతూ గత కొంత లాభాలు పొందుతున్నారు.ఇదే క్రమ ములో ముగ్గురు వ్యక్తులు మరో వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసి కొంత అధిక లాభాలకు అమ్మినారు.మరి కొంత శుక్రవారం నాడు అమ్ముటకు వెళుతుండగా పోలీస్ వారు పట్టుకోవ డం జరిగింది.వారి వద్ద నుండి గంజాయి 260గ్రాములు,ఒక యమహా మోటార్ సైకిల్,కొంత నగదుతో పాటు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకన్నారు.ఈ సందర్భముగా రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి,మాట్లాడుతూ యువత చెడు అల వాటులకు బానిసలు కావద్దని, జీవితాల ను నష్టపరుచుకోవద్దని తెలిపారు. ఎవరై నా గంజాయి అమ్ముతూ పట్టుబడితే వారిని జైలు కు పంపడం తో పాటు, వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేసి, ఇంకా మారకపోతే వారిపై పిడి ఆక్ట్ పెట్టుతా మని ఇన్స్పెక్టర్ హెచ్చరించారు.ఈ సందర్భంగా గంజాయి అమ్ముతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకోవడంలో పాల్గొన్న ఎస్ఐ లక్ష్మారెడ్డిని, కానిస్టేబుళ్లను,మహిళా సిబ్బందిని కరీంనగర్ రూరల్ ఎసిపి విజయకుమార్ అభినందించారు.

## హుజురాబాద్‌లో బిజెపి సంబరాలు



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 14 :** బీహార్ లో ఎన్డీఏ కూటమి విజయం సాధించిన నేపథ్యం లో హుజురాబాద్ పట్టణంలో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్దకు బిజెపి నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకొని బాణాసంచా కాల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. బిజెపికి, ప్రధాని నరేంద్ర మోడీకి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ.. బీహార్ గెలుపు మరో సారి బిజెపి ఎన్డీఏ బలాన్ని మరోసారి చూపెట్టిందని అన్నారు.ఎన్డీఏ నేతృత్వం లోని నితీష్ కుమార్ ప్రభుత్వం ప్రజల కు మంచి పాలనను అందించిందని అన్నారు. సుపరిపాలనకు ప్రజలు పట్టం కట్టారని, దేశంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ పూర్తిగా తగ్గిపోయిందని, హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లోను అధికార దుర్వినియోగానికి పాల్పడి ఆ పార్టీ గెలిచిందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు ఒకటయ్యాయని, తెలంగాణలోనూ అసెంబ్లీ పార్టీ బిజెపి అధికారంలోకి వస్తుందని అన్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా బిజెపి కూటమి గెలుస్తుందని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం నిధులు మంజూరు చేస్తుందని ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం

## రైతులకు అండగా ఉంటుంది

### -ట్రాక్టర్ నడిపిన మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 14 :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.పలు ప్రారంభోత్సవాలు చేయడానికి గురువారం మంథని వచ్చిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అందరితో కలుపుకోలుగా మాట్లాడారు. అలాగే రైతు నాయకుడు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి కొత్తగా కొనుగోలు చేసిన ట్రాక్టర్నుట్రాక్టర్ ను స్వయంగా నడుపుతూ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు ఎప్పుడు అండగా ఉంటుందని, రైతుల సంక్షేమం కొరకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందన్నారు. రైతుగా సురేందర్ రెడ్డి వినూత్న రీతిలో పంటలు పండిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడని అభినందించారు.

## మధుమేహం అలక్ష్యం చేస్తే ప్రమాదం - నిపుణ వైద్యుల సందేశం




**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

ధర్మపురి క్షేత్రంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మధుమేహ అవగాహన కార్యక్రమం ప్రజల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొం దించిన ప్రాముఖ్యమైన వేదికగా నిలిచింది.మధుమేహం పెరుగుతున్న నేపథ్యం,గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల అవసరం దృష్ట్యా,ఈ కార్యక్ర మానికి ప్రజలు సమూహంగా హాజరై ఆసక్తిగా వినడం విశేషం.జగిత్యాల శంకర్ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బీమనాతి శంకర్ మధుమ లక్షణాలు, రకాలు, వ్యాధి ప్రారంభ సూచనలు, రక్తంలో చక్కెర స్థాయిల అసమతౌల్యం వల్ల కలిగే ప్రమాదాలను స్పష్టంగా వివరిస్తూ ప్రజలకు ప్రతిదినం ఆరోగ్యపరిశీలన అవసరమని హితవు పలికారు.మీనాక్షి హాస్పిటల్ నిర్వాహకు లు డాక్టర్ చక్రధర్ మధుమేహ రోగుల ఆహార నియమాలు,ఏ ఆహార పదార్థా లు శరీరానికి మేలు చేస్తాయో, ఏవి దూరం వుంచాలో శాస్త్రీయంగా వివరిం చారు.సీనియర్ సర్జన్,శ్రీలత హాస్పిటల్ వైద్య నిపుణుడు డాక్టర్ హేమంత్ మధుమేహం కారణంగా పాదాలకు వచ్చే చికాకులు,ఇన్ఫెక్షన్లు,గాయాలు, వాటి సంరక్షణ పద్ధతులను ఉదాహర ణలతో వివరించి, పాదాలను శుభ్రంగా, రక్షణగా ఉంచుకోవడం ఎంత ముఖ్య మో స్పష్టం చేశారు.మిత్ర హాస్పిటల్ సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీధర్ గుండె మరియు కిడ్నీలపై మధుమేహం కలిగించే ప్రభావాన్ని శాస్త్రీయంగా చర్చిస్తూ, నిర్లక్ష్యం చేస్తే గుండెపోటు, కిడ్నీ విఫలం వంటి ప్రాణాపాయ పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. జగిత్యాల జిల్లా డీఎం & హెచ్‌ఓ డాక్టర్ శ్రీనివాస్ మధుమేహ రకాలు,నివారణ మార్గాలు, జీవితశైలి మార్పులు,వ్యాధి పట్ల అప్రమ త్తత అవసరమని ప్రజలకు వివరిస్తూ ఆరోగ్యదాయకమైన అలవాట్లను అలవర చుకోవాలని సూచించారు. జగిత్యాల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హేమంత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డి , కోశాధి కారి సుధీర్‌కుమార్ సమన్వ యంతో కార్యక్రమం సజావుగా సాగింది . ఇందు లో పాల్గొన్న ప్రైవేట్ వైద్యులు కూడా తమవంతు సహకారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ధర్మపురిలో నిర్వహిం చిన ఈ అవగాహన సభ గ్రామీణ ఆరోగ్య సేవల అభివృద్ధికి,మధుమేహం పై సమాజంలో స్పష్టమైన అవగాహన కలుగజేసేందుకు మార్గదర్శకంగా నిలిచింది. ఈ సందర్భంగా ఉచిత పరీక్షలు నిర్వహించి, అల్పాహారం అందించారు.